క్లుప్తంగా

విద్యార్థికి ఎమ్మెల్సీ అభినందన



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు (టౌన్): జేఈఈ మెయిన్‌లో జాతీయ స్థాయిలో 274వ ర్యాంక్ సాధించిన కృష్ణచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి నిర్మల్‌తేజను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖ ర్‌రెడ్డి శనివారం అభినందించారు. ఈ సందర్భంగా నిర్మల్‌తేజకు రూ.లక్ష చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో కూడా ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు.

డీఆర్వోకు వినతి



నెల్లూరురూరల్ : నగరంలోని కలెక్టరేట్‌లో డీఆర్వో ఉదయభాస్కర్‌కు విశ్వహిందూ పరిషత్ నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న హింసాకాండను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. వీహెచ్‌పీ నాయకులు ఏవీఆర్ మోహన్‌రావు, శ్రీధర్, రాజేంద్రప్రసాద్, గోపినాథ్, అన్నపూర్ణమ్మ, సురేష్‌బాబు ఉన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలు నేడు



చెస్ టోర్నీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సుమన్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : జిల్లా చెస్ అసోసియేషన్, శ్రీఆనంద్ చెస్ వింగ్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 20న ముత్తుకూరు రోడ్డులోని పార్వతీనగర్‌లో ఉన్న సిల్వర్‌ఓక్స్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సుమన్ తెలిపారు. ఈ మేరకు స్కూల్‌లో టోర్నీ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ప్రోత్సాహకంగా నగదు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేస్తున్నామన్నారు. వివిధ వయో విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వివరాల కోసం డాక్టర్ మధుసూదన్‌రెడ్డి నంబరు 62815 80209ను సంప్రదించాలన్నారు.

ఉత్సాహంగా 'రన్ ఫర్ జీసస్'



నెల్లూరు(బృందావనం) : నగరంలో నిర్వహించిన 'రన్ ఫర్ జీసస్' ర్యాలీలో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ఏబీఎం కాంపౌండ్ వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీలో క్రైస్తవులు భక్తి గీతాలను పాడుకొంటూ కనకమహల్ మీదుగా గాంధీబొమ్మ సెంటర్, వీఆర్సీ సెంటర్, మద్రాస్ బస్టాండ్, ఫత్తేఖాన్‌పేట మీదుగా బట్వాడిపాళెం సెంటర్ వరకు చేపట్టారు. కన్వీనర్లు రెవ.డేవిడ్ దయాసాగర్, బ్రదర్ జానీజో, రెవ డాక్టర్ రాజశేఖర్ దాసరి, ఉరందూరు సురేంద్ర బాబు, రెవ హరిపాల్, బర్నాబాస్, మహేష్, సతీష్, సంజయ్, సాయి పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమావేశం



మాట్లాడుతున్న పీడీ గంగాభవాని

నెల్లూరు (పొగతోట) : ఉపాధిహామీ ద్వారా ప్లాంటేషన్ కార్యక్రమాల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించాలని డ్వామా పీడీ గంగాభవాని మండలాధికారులను ఆదేశించారు. స్థానిక డ్వామా కార్యాలయంలో హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, ఏబీఎంపీపీ పీడీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ మీటింగ్ శనివారం నిర్వహించారు. హార్టికల్చర్‌కు సంబంధించి నిమ్మ, బత్తాయి తోటల్లో చెట్లను సాగుచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విధి విధానాలకు సంబంధించి త్వరలో ప్రకటిస్తామన్నారు. సమావేశంలో ఏపీడీలు, ఏపీఓలు పాల్గొన్నారు.

ఈ-వేస్ట్‌పై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ ఆనంద్



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ఈ-వేస్ట్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లలో ఉండే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన అవసరం

కొడవలూరు: స్వచ్ఛతపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని కొడవలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.రామకృష్ణ సూచించారు. మండలంలోని టపాతోపు ప్రాథమిక పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో యల్లాయపాళెం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.కామాక్షయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.నాగభూషణమ్మ, ఏఎన్ఎంలు జి.సలోమి, వై.హిమజ, ఎంఎల్‌హెచ్‌పీ ఎ.స్నేహ, అంగన్‌వాడీ కార్యకర్తలు టి.భారతి, వై.చిట్టెమ్మ, ఆశా కార్యకర్తలు శోభ, సరళ పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో..

ఇందుకూరుపేట : మండల కేంద్రమైన ఇందుకూరుపేటలో స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీడీఓ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత ర్యాలీ చేపట్టారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత తప్పక పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై నాగార్జున్‌రెడ్డి, ఏపీఎం సరిత, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

తాగునీటికి అధిక ప్రాధాన్యం

పొదలకూరు: వేసవిలో పంచాయతీల్లో తాగునీటికి అధిక ప్రాధాన్యమివ్వనున్నామని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి హాజరైన ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో తాగునీటికి సమస్యలు తలెత్తకుండా సెక్రటరీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని, అవసరమైతే ట్యాంకర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని కోరారు. పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఎంపీడీఓ నరసింహరావు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, నేతలు మస్తాన్‌బాబు, మల్లికార్జుననాయుడు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పారిశుద్ధ్య పనులను ఎన్నెస్సెస్ విద్యార్థులు చేపట్టారు. కళాశాల పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర ర్యాలీని పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టారు. స్థానిక రామనగర్ గేట్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీలో విద్యార్థులు పాలుపంచుకున్నారు. ఎస్సై హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు: వ్యర్థాలతో అనర్థమేనని ఎంపీడీఓ జలజాక్షి పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మనుబోలులో విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించారు. పంచాయతీ పరిధిలోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి నిల్వ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా నిల్వ చేసి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని కోరారు. అనంతరం ప్లాస్టిక్ కవర్లను వినియోగించమనే ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై శివరాకేష్, హెచ్ఎం డేవిడ్, పంచాయతీ కార్యదర్శి గరుడయ్య పాల్గొన్నారు.



మనుబోలులో..



ఇందుకూరుపేటలో ర్యాలీ

ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ

ముత్తుకూరు: స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ ప్రక్రియ చేపట్టామని ఎంపీడీఓ నాగమణి పేర్కొన్నారు. ముత్తుకూరులో పాత టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణను సచివాలయ ఉద్యోగులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి వీటిని సేకరించి వీటిని ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసేందుకు గానూ జిల్లా కేంద్రానికి తరలిస్తామని చెప్పారు.



కొడవలూరు: టపాతోపులో..



ముత్తుకూరులో...



పొదలకూరు: స్వచ్ఛాంధ్ర ర్యాలీలో డీపీఓ శ్రీధర్‌రెడ్డి



పొదలకూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

వెంకయ్యస్వామికి విశేష పూజలు



మనుబోలు: మండల పరిధిలోని బీసీ కాలనీ సమీపంలో గల భగవాన్ వెంకయ్యస్వామి మందిరంలో విశేష పూజలను శనివారం నిర్వహించారు. విశేష పూజా కార్యక్రమాలను అర్చకుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిపారు. హోమ గుండం వేసి ధుని పూజ నిర్వహించారు. అన్నప్రసాదాన్ని మధ్యాహ్నం అందజేశారు. ఉభయకర్తలుగా ఆరూరు అనిల్‌కుమార్‌రెడ్డి, అనిత దంపతులు వ్యవహరించారు.

సద్వినియోగం చేసుకోండి

కొడవలూరు : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.స్ఫూర్తిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల అధికారులు హాజరవుతారని, ఇందులో వినతులు సమర్పిస్తే తిరిగి రసీదు ఇస్తారన్నారు.

ఉన్నతంగా రాణించాలి



కోవూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సికిందర్‌బాషా మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కాగా పలువురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం



పొదలకూరు: పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి విజయవరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే ప్రాథమికంగా పాటించాల్సిన జాగ్రత్తలను డెమో ద్వారా వివరించారు. అగ్నిప్రమాదాల వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం



ఇందుకూరుపేట : అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

ఇందుకూరుపేట : చిన్నారులకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలని, అప్పుడే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా ఉంటారని సీడీపీఓ రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని గంగపట్నంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం గురించి డెమో ఇచ్చారు. పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చౌకగా లభించే పోషక పదార్థాల గురించి తెలియజేశారు. గృహ సందర్శనలు చేసి గర్భిణులు, బాలింతలకు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కొత్తవంగల్లులో..

కొడవలూరు: మండలంలోని కొత్తవంగల్లు అంగన్‌వాడీ కేంద్రం-1లో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త సుప్రజ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనతకు కారణాలు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలుండే ఆహారంపై అవగాహన కల్పించారు.

జాగ్రత్తలు అవసరం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణంలోని ఖాజానగర్‌లో అంగన్‌వాడీ కార్యకర్త రాజమ్మ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శకుంతల గర్భిణులు, బాలింతలకు వెయ్యిరోజుల సంరక్షణ గురించి వివరించారు. విటమిన్స్ లోపం తలెత్తకుండా ప్రతిరోజు అవసరమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ తల్లిపాల విశిష్టత గురించి తెలుసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ సుమలత, సిబ్బంది ప్రమీల, మల్లిక తదితరులు పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ఖాజానగర్‌లో..

మునగాకుతో అనేక ప్రయోజనాలు

విడవలూరు: మునగాకులో ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉన్నాయని, మునగాకును ఆహార పదార్థాల్లో వినియోగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.రమణి తెలిపారు. మండలంలోని ముదివర్తి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునగాకు తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుందని, కీళ్ల నొప్పులు తగ్గించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుందని తెలియజేశారు. అంగన్‌వాడీ కార్యకర్త ఎస్.శీనమ్మ పాల్గొన్నారు.



విడవలూరు: ముదివర్తిలో..



కొడవలూరు: కొత్తవంగల్లులో..

పరీక్షలకు 84 మంది గైర్హాజరు

వెంకటాచలం: విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) పరిధిలోని అనుబంధ కళాశాలల్లో శనివారం నిర్వహించిన డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షలకు 84 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎగ్జామ్స్ నిర్వహణాధికారి మధుమతి తెలిపారు. 1018 మందికి గానూ 934 మంది హాజరయ్యారని చెప్పారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని బీవీ నగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని టౌన్ ఈఈ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాగుంట లేఅవుట్, లెక్చరర్స్ కాలనీ, కొండాయపాళెం, వనంతోపు సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేత్రదానం

నెల్లూరురూరల్ : జిల్లాలోని కందుకూరు సంతోష్‌నగర్‌కు చెందిన అమర వెంట విశ్వనాథ్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన నేత్రాలను కుటుంబసభ్యుల అంగీకారంతో శనివారం నెల్లూరు పెద్దాస్పత్రికి దానం చేశారు. కందుకూరు రెడ్‌క్రాస్ చైర్మన్ చెన్న వెంకట రామాంజనేయులు సహకారంతో కుటుంబసభ్యులు అమర ఝాన్సీలక్ష్మి అంగీకారంతో ప్రభుత్వ వైద్యశాలకు అందజేశారు. ఈ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ సునీల్ సేకరించి అనంతరం సర్టిఫికెట్‌ను అందించారు.

23న ఘంటసాల గాన నీరాజనం

నెల్లూరు(బృందావనం) : పుర మందిరంలో ఈనెల 23న ఘంటసాల 51వ వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు గాయకుడు కోడూరు ఆనంద్‌రావు శనివారం తెలిపారు. ఘంటసాల కళానికేతన్ ఆధ్వర్యంలో తొలుత గాన నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కళాకారులు, గాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

కాలేయాన్ని కాపాడుకోవాలి

నెల్లూరురూరల్ : శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం కాలేయమని, దీనిని కాపాడుకుని జీవితాన్ని రక్షించుకోవాలని మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి సూచించారు. ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన శనివారం మాట్లాడారు. సరైన జాగ్రత్తలు, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్‌రెడ్డి పాల్గొన్నారు.

నేత్రపర్వంగా పల్లకిసేవ



పొదలకూరు: పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్లో కొలువైన శ్రీలక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పల్లకిసేవను వేడుకగా శనివారం నిర్వహించారు. విశేషాలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు. అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

కారు ఢీకొనడంతో రైతుకు గాయాలు



మనుబోలు: కారు ఢీకొనడంతో రైతు గాయపడిన ఘటన మనుబోలు – పొదలకూరు మార్గంలోని మిటాత్మకూరు క్రాస్‌రోడ్డు వద్ద శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. అక్కంపేటకు చెందిన రైతు పూండ్ల రామచంద్రారెడ్డి పొలం నుంచి బైక్‌పై గ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో పొదలకూరు నుంచి మనుబోలు వైపు వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొంది. క్షతగాత్రుడ్ని నెల్లూరులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ – కేవైసీని పూర్తి చేసుకోవాలి



మాట్లాడుతున్న శివకృష్ణయ్య

పొదలకూరు: రేషన్ కార్డులున్న వారు ఈ – కేవైసీని వెంటనే పూర్తి చేయించుకోవాలని తహసీల్దార్ శివకృష్ణయ్య పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీలర్లు, వీఆర్వోలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో రేషన్ కార్డుల్లో పేర్లున్న వారు 59,096 మంది కాగా, వీరిలో 54,494 మందే ఈ – కేవైసీని చేయించుకున్నారని చెప్పారు. మిగిలిన వారు త్వరితగతిన చేయించుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ సమస్య ఉన్న వారు ఆధార్ కేంద్రాల్లో అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. సివిల్ సప్లయ్స్ డీటీ రవి తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ ప్రాతిపదికన ప్రకటించాలి

నెల్లూరు (టౌన్) : ఎస్సీ వర్గాలకు చెందిన హెడ్‌మాస్టరు, టీచర్ల పేర్లకు ఎదురుగా వారి ఉపకులాలను సూచిస్తూ రివైజ్డ్ సీనియారిటీ లిస్టును మెరిట్ ప్రాతిపదికన ప్రకటించాలని మహాజన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చేమూరు మస్తాన్‌మాదిగ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ బాలాజీ రావును శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పదోన్నతులకు సంబంధించి సీనియారిటీ జాబితాలో ఎస్సీ, హెడ్‌మాస్టరు, ఉపాధ్యాయుల కులాలను కేవలం ఎస్సీగా ప్రకటించడం వల్ల ఎవరూ ఏ ఉప కులమో అర్థం కావడం లేదన్నారు. హెడ్‌మాస్టరు పోస్టులను లెక్కించే క్రమంలో అన్ని మంజూరు పోస్టులు, అప్‌గ్రేడ్ హెచ్ఎం పోస్టులను కలిపి ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు ఏడు శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూసి అడిక్వసి లెక్కించాలని కోరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంచలయ్య పాల్గొన్నారు.



డీఈఓకు వినతిపత్రం అందజేత